ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 63

ఆదివారం 25 ఆగస్టు 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## వేలంలో రూ.40 లక్షలు పలికిన విరాట్ కోహ్లీ జెర్సీ..



7

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

## సినీనటుడు నాగార్జునకు చెందిన నిర్మాణం నేలమట్టం

- తెల్లవారుజామునే అనూహ్యంగా రంగంలోకి హైడ్రా
- ఉదయం నుంచి కూల్చివేతలు.. ఐదు గంటల్లో పూర్తి
- హైకోర్టులో నాగార్జున పిటిషన్.. మధ్యంతర స్టే జారీ
- అప్పటికే సింహభాగం పూర్తయిన కూల్చివేత
- 14 ఏళ్ల క్రితం నిర్మాణం.. తమ్మిడికుంట చెరువు
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో 3.30 ఎకరాలు
- నిర్మాణానికి జీహెచ్ఎంసీ అనుమతులు లేవు
- గతంలో కోర్టు స్టే ఆర్డర్లూ లేవు: హైడ్రా

హైదరాబాద్ , ఆగస్టు 24 : చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడ్రా) మరో కీలక చర్య చేపట్టింది. ప్రముఖ సినీనటుడు నాగార్జునకు చెందిన హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను శనివారం కూల్చివేసింది. ఎన్ కన్వెన్షన్.. ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉందంటూ దానిని నేలమట్టం చేసింది. హైడ్రా అధికారులు.. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ తదితర విభాగాల

మిగతా 2 లో





# గబ్బర్ గుడ్‌బై

## క్రికెట్ నుంచి వైదొలిగిన శిఖర్ ధవన్

భారత జట్టు ఓపెనర్ శిఖర్ ధవన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ, దేశవాళీతో పాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్టు ప్రకటించాడు. అభిమానులతో గబ్బర్ అని ముద్దుగా పిలిపించుకునే 38 ఏళ్ల ధవన్.. రిటైరవుతున్నట్టు శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 2010లో ఆస్ట్రేలియాతో వైజాగ్ వన్డే ద్వారా అరంగేట్రం చేసిన ఎడమచేతి బ్యాటర్ ధవన్ అనతికాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ ఆడగలిగాడు. అయితే ఫామ్‌లేమి కారణంగా రెండేళ్లుగా అతడిని సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకోవడం లేదు.

న్యూఢిల్లీ: 2022లో బంగ్లాదేశ్‌తో చివరి వన్డే ఆడాడు. 'నా క్రికెట్ ప్రయాణానికి ముగింపు పలుకుతున్నా. జీవితంలో మరో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చింది. అందుకే అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నా. చాలాకాలం

మిగతా 2 లో



# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు.

హైదరాబాద్,ఆగస్ట్24 : అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై

మిగతా 2 లో

# వైద్యరంగగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిఆర్ఎస్ పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేశాం
- ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్24 : బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగం ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం

మిగతా 2 లో

# 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం'పై వ్యాఖ్యలకు కేటీఆర్ క్షమాపణ..

- పునరావృతం అయితే చర్యలుంటాయని హెచ్చరిక
- అక్కడే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కమిషన్ సభ్యులు
- వారంతా బీఆర్ఎస్ హయాంలో నియమితులు..
- వారికి నోటీసులు జారీ చేస్తున్నాం: ఛైర్‌పర్సన్



హైదరాబాద్, ఆగస్టు 24 : మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ ముందు హాజరై వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేశారు. ఆయన

మిగతా 2 లో

# విద్యావేత్త గొట్టిపర్తి భాస్కర్‌కు ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: 29 సంవత్సరాలుగా విద్యా ప్రపంచంలో సరికొత్త సంచనాలను నమోదు చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్న ఎస్.వీ.ఎన్ రెసిడెన్షియల్ హైస్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024 అవార్డును అందుకున్నారు. యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ ఫౌండర్ సీఈవో సందీప్ గులాటి, కో ఫౌండర్ అసుతోష్ దుబే, ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధు-సూదన్ చేతుల మీదుగా భాస్కర్ ఈ అవార్డును అందుకున్నారు.

శనివారం హైదరాబాదులో జరిగిన "ఎడ్యూలీడర్స్ సమ్మిట్ మరియు అవార్డుల" ప్రధానోత్సవం హోటల్ పార్క్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్ వ్యవహరించారు. ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024 కు ఎంపికైన గొట్టిపర్తి భాస్కర్ సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. ఎంతోమంది విద్యావంతులను సమాజానికి అందించిన ఘనత భాస్కర్ కు దక్కిందన్నారు. పదుల సంఖ్యలో డాక్టర్లను, వందల సంఖ్యలో ఇంజనీర్లను కరెంటు, ఇంజనీరింగ్, పోలీసు, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లలో ఉద్యోగులుగా ఎన్నో ప్రతిభావంతమైన ప్రైవేట్ సంస్థల్లో ఎస్.వీ.ఎన్ లో విద్యనభ్యసించిన వారు సేవలందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఎస్.వీ.ఎన్ ప్రస్థానం బడుగు, బలహీన వర్గాల పిల్లల సమున్నత వికాసం కోసం ప్రారంభమైందని, ఆ లక్ష సాధనలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. 29 ఏళ్ల విద్యా ప్రపంచంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబ సభ్యులు ఎన్నో త్యాగాలు చేసి తనకు సహకరించారని, అదేవిధంగా ఎంతో మంది మిత్రులు

విద్యాభిమానులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ఎంతోమంది ఉపాధ్యాయులు త్యాగనిరతితో పనిచేసి పాఠశాలను అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో అవార్డు నిచ్చి సత్కరించిన యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
25 ఆగస్టు
2024



# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు

**మొదటి పేజీ తరువాయి**

అధికారులతో కలిసి శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు భారీగా పోలీసులు, యంత్రాలతో కన్వెన్షన్ సెంటర్ వద్దకు వెళ్లారు.

ఉదయం 6 గంటల సమయంలో కూల్చివేతలు మొదలుపెట్టి 11 గంటల వరకు సింహభాగం పూర్తి చేశారు. ఆక్రమణల తొలగింపు నేపథ్యంలో మాదాపూర్ నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లే రహదారులను మూసివేసి వాహనాల రాకపోకలను మళ్లించారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలోనే నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేపట్టారని, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. దీంతో కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలంటూ న్యాయస్థానం మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే అప్పటికే కూల్చివేతలు దాదాపుగా పూర్తయ్యాయి.

కన్వెన్షన్ సెంటర్‌తోపాటు చుట్టుపక్కల ఉన్న ఇతర షెడ్లనూ నేలమట్టం చేశారు. ఈ చర్య ద్వారా అందరి సందేహాలను హైడ్రా పటాపంచలు చేసినట్లయింది. ప్రముఖవ్యక్తికి చెందిన కట్టడాన్ని కూల్చివేయడంతో హైడ్రా పేరుతో సామాన్యులపైనే ప్రతాపం చూపిస్తున్నారన్న విమర్శలకు చెక్ పెట్టినట్లయింది. కాగా, ఎన్ కన్వెన్షన్ కూల్చివేత అంశం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



**కన్వెన్షన్ కథా కమామిషు ఇదీ..**

ఖానామెట్ గ్రామం సర్వే నెంబర్ 36లో 29.06 ఎకరాల విస్తీర్ణంలో తమ్మిడికుంట చెరువు ఉంది. పక్కనే ఉన్న సర్వే నెంబర్ 11/2లో సినీనటుడు నాగార్జునకు ఎనిమిది ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో 2010లో ఎన్ కన్వెన్షన్, ఇతర నిర్మాణాలను చేపట్టారు. అయితే సర్వే నెంబర్ 11/2లోని మూడు ఎకరాలు తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులోని నిర్మాణాలనే కూల్చివేశారు. కాగా, ఎన్ కన్వెన్షన్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉందంటూ ఉమ్మడి రాష్ట్రంలోనే జీహెచ్ఎంసీకి, రెవెన్యూ విభాగాలకు ఫిర్యాదులందాయి.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం అప్పటి ప్రభుత్వం ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కు నోటీసులు జారీ చేసింది. అనుమతి పత్రాలు, స్థల యజమాన్యపు హక్కు వివరాలు ఇవ్వాలని పేర్కొంది. కానీ, యజమానుల నుంచి సమాధానం రాకపోవడంతో.. దానిని అనుమతి లేని నిర్మాణంగా పరిగణించి కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది. దీంతో ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం కోర్టుకు వెళ్లింది. పట్టా భూమిలో నిర్మాణం ఉందని, చెరువు/ప్రభుత్వ భూమి కాదని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాలు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఎన్ కన్వెన్షన్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోనే ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ సక్రమంగా లేదంటూ కన్వెన్షన్ యాజమాన్యం 2017లో మరోసారి మియాపూర్‌లోని అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించింది. అప్పటి నుంచి కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో ప్రభుత్వ విభాగాలు కూడా కూల్చివేతల దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**కూల్చివేతకు భారీ కసరత్తు!**

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు ముందు హైడ్రా భారీగానే కసరత్తు చేసినట్లు సమాచారం. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగినట్లు 'జనం కోసం' అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఈ నెల 20న హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఎన్ కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోవాలంటూ లేఖ రాశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలోనే హైడ్రా రంగంలోకి దిగింది. అయితే ప్రముఖ వ్యక్తికి చెందిన ఆస్తి కావడంతో ఈ విషయంపై పట్టణ ప్రణాళికా విభాగం నుంచి పూర్తి వివరాలను హైడ్రా సేకరించినట్లు సమాచారం. హెచ్ఎండీఏ నిర్ధారించిన మేరకు నిర్మాణం ఎఫ్‌టీఎల్‌లో ఉందా? బఫర్ జోన్‌లోనా? అన్నది కూడా పరిశీలించారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకున్నాక.. నిర్మాణంపై చర్యలు తీసుకోవద్దంటూ కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని నిర్ధారించుకున్నారు. అనంతరం 'ఆపరేషన్ ఎన్ కన్వెన్షన్'కు శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయమే భారీ యంత్రాలు, సిబ్బందితో వెళ్లిన హైడ్రా అధికారులు.. కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత ప్రారంభించారు. మొత్తం వ్యవహారాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలించినట్లు తెలిసింది.

**ఇతర నిర్మాణదారుల్లో గుబులు!**

29.6 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన తమ్మిడికుంట చెరువు 10 ఎకరాలకు కుచించుకుపోయింది. సుమారు 19ఎకరాల చెరువు స్థలం కబ్జాకు గురైంది. ఇళ్లు, ఇతర నిర్మాణాలు వెలిశాయి. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో వారిలో గుబులు మొదలైంది. ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు.

**నెక్స్ట్ టార్గెట్ మల్లారెడ్డి?**

చెరువుల్లో ఆక్రమణల కూల్చివేత కొనసాగుతుందని హైడ్రా వర్గాలు చెబుతున్నాయి. అయితే, మేడ్చల్ జిల్లా పరిధిలోని మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన కళాశాలలు, హాస్టళ్లు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, ప్రభుత్వ స్థలాల్లో ఉన్నాయన్నది గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తదుపరి కూల్చివేతలు మల్లారెడ్డికి సంబంధించిన నిర్మాణాలేనని ప్రచారం జరుగుతోంది.

పలు ఆక్రమణలపై కోర్టు స్టేలు ఉండగా.. ఇటీవల కాప్రా సర్కిల్ పరిధిలోని నిర్మాణంపై స్టే వెకేట్ అయినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకునేందుకు మేడ్చల్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్‌లోని 1.5ఎకరాలను ఆక్రమించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనురాగ్ యూనివర్సిటీ భవనాలు నిర్మించారని ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణలపైనా చర్యలుంటాయని ప్రచారం జరుగుతోంది.

## హైడ్రా ఏర్పాటును స్వాగతించాల్సిందే

హైదరాబాద్,ఆగస్ట్ 24 : జన్వాడ ఫామ్ హౌస్‌పై మాజీ ఎంపీ వి. హనుమంత రావు హాట్ కామెంట్స్ చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రామంతపూర్ చెరువు, బతుకమ్మ కుంట చెరువు కూడా ఆక్రమణకు గురయ్యాయని ఆరోపణలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో హనుమంత రావు మిడియాతో మాట్లాడుతూ... వాటిపై కూడా చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను కూలగొట్టాలని అన్నారు. ఆ స్థలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టివ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్ తనదే అని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారని అన్నారు. ఇప్పుడు తన ఫ్రెండ్ దగ్గర లీజుకు తీసుకున్న అంటున్నారని చెప్పారు.ఏదైనా సరే అక్రమంగా నిర్మాణం చేపడితే కూల్చివేయాల్సిందేనని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణల కూల్చివేతకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరతామని హనుమంత రావు వెల్లడించారు. ఈ నెల 27న గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీలు కోదండ రాం ,అమీర్ అలీ ఖాన్‌లకు రవీంద్ర భారతిలో సన్మానం చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబమని మహిళ ఫైనాన్స్ చైర్మన్ శోభారాణి ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ సంస్కార హీనుడని విమర్శలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామని చెప్పారు.పదేళ్లలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు.

## 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం'పై వ్యాఖ్యలకు కేటీఆర్ క్షమాపణ..

**మొదటి పేజీ తరువాయి**

క్షమాపణలను కమిషన్ ఆమోదించినట్లు చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ప్రకటించారు. మహిళలను కించపరిచేలా, అసభ్యకరంగా మరోసారి మాట్లాడొద్దని కేటీఆర్‌కు సూచించారు.

పునరావృతమైతే తగిన చర్యలుంటాయని హెచ్చరించారు. కేటీఆర్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్న అభియోగాలను సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ కేటీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ శనివారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరై వివరణ ఇచ్చిన అనంతరం చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ట్వీట్ చేశారు. మహిళలపై చేసిన వ్యాఖ్యల పట్ల కేటీఆర్ విచారం వ్యక్తం చేశారని, క్షమాపణలు చెప్పారని, అలాంటి ప్రకటనలు సరికాదని, తనలాంటి నాయకత్వ స్థాయికి అలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, సరికాదని కేటీఆర్ అంగీకరించారని వెల్లడించారు.

భవిష్యత్‌లో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కమిషన్ సూచించిందని చెప్పారు. విచారణకు కేటీఆర్ వెంట మాజీ మంత్రి సబిత, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, హరిప్రియా నాయక్, సత్యవతి రాథోడ్ వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లకు మధ్య తోపులాట జరిగింది. పరస్పరం భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో పోలీసులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు సహా పలువురు కాంగ్రెస్ నాయకురాళ్లను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. కాగా, కమిషన్ ముందు హాజరవ్వడానికి వచ్చిన కేటీఆర్‌కు చైర్మన్ చాంబర్‌లోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితులైన కమిషన్ సభ్యులు ఆరుగురు రాఖీ కట్టారు.

దీనిపై చైర్‌పర్సన్ శారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగురు సభ్యులకు నోటీసులు ఇవ్వాలని, న్యాయ సలహా అనంతరం తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సభ్యులకు ముందే హెచ్చరించినప్పటికీ సభ్యుల ప్రవర్తన అనుచితంగా, కమిషన్ నియమాలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. కమిషన్ నిష్పాక్షికతను, విశ్వసనీయతను దెబ్బతీసేలా వ్యవహరించారని అభిప్రాయపడ్డారు. వీరిపై న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాఖీ కట్టడం తప్పు కాదని, కమిషన్ కార్యాలయంలో కట్టడం సమంజసం కాదని చెప్పారు.

**కమిషన్‌పై గౌరవంతోనే హాజరయ్యా**

కమిషన్‌పై గౌరవంతోనే స్వయంగా హాజరై నోటీసులకు సమాధానం ఇచ్చానని కేటీఆర్ అన్నారు. ఛైర్‌పర్సన్‌ను కలిసి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడారు. యధాలాపంగా చేసిన వ్యాఖ్యలపై ఇదివరకే క్షమాపణలు కోరానని చెప్పారు. తనకు మద్దతుగా కమిషన్ కార్యాలయానికి వచ్చిన బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలపై కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు దాడులు చేయడాన్ని ఖండిస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యేలు సబిత, సునీత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి తమపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం డౌన్ డౌన్ నినాదాలు చేశారు. కాగా, కేటీఆర్‌కు కమిషన్ సభ్యులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలపడం విడ్డూరంగా ఉందని బీజేపీ నాయకురాలు మాధవి విమర్శించారు. విచారణకు పిలిచిన వారందరికీ రాఖీలతో స్వాగతం పలుకుతారా?అని ప్రశ్నించారు.

**మాపై దాడులు చేయించారు: సునీతరావు**

కేటీఆర్ కమిషన్ ముందు, ట్విట్టర్‌లో కాకుండా బస్సు ఎక్కి మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కార్యాలయం వద్ద.. అడ్డమీది కూలోళ్లను తీసుకొచ్చి తమపై కేటీఆర్ దాడులు చేయించారని ఆరోపించారు. దీన్ని సుమోటో కేసుగా తీసుకుని కేటీఆర్‌పై కేసు పెట్టాలని మహిళా కమిషన్‌ను కోరారు. మహిళా కమిషన్ కార్యాలయానికి కేటీఆర్ విచారణ కోసం వెళ్లారా.. లేక దాడుల కోసమా అని మహిళా కార్పొరేషన్ చైర్మన్ బి.శోభారాణి ప్రశ్నించారు. తప్పును ఒప్పుకొని క్షమాపణలు అడగడానికి వచ్చిన కేటీఆర్.. మందిమార్బలంతో గొడవ ఎందుకు చేయించారని ప్రశ్నించారు.

**వాల్మీకి స్కాంలో తెలంగాణ నేతల హస్తం: కేటీఆర్**

కర్ణాటక ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న వాల్మీకి స్కామ్ వ్యవహారంలో తెలంగాణ నాయకులు, వ్యాపారవేత్తల హస్తం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అలాంటి వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వాల్మీకి స్కామ్‌లో తలెత్తుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ అగ్రనేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "ఎస్టీ కార్పొరేషన్ నుంచి రూ.45కోట్లు హైదరాబాద్‌లోని 9బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. ఆ ఖాతాలు ఎవరివి? వీ6 పేరుతో ఉన్న బిజినెస్ మీద ఆరోపణలు ఉన్నాయి. దాని యజమాని ఎవరు? వాల్మీకి స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో సిట్, సీఐడీ, ఈడీ దాడులు నిర్వహించిన తర్వాత కూడా ఈ వార్తలు తెలంగాణలో ఎందుకు రాలేదు?"అని కేటీఆర్ ప్రశ్నించారు.

## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

**మొదటి పేజీ తరువాయి**

కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

## గబ్బర్ గుడ్‌బై

**మొదటి పేజీ తరువాయి**

జట్టు తరపున క్రికెట్ ఆడగలిగాననే ఆనందంతో నా మనసు ప్రశాంతంగా ఉంది. జాతీయ జట్టుకు ఆడాలనే జీవితాశయాన్ని నెరవేర్చుకున్నా. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కోచ్‌లు, ఢిల్లీ క్రికెట్ సంఘం, బీసీసీఐ, నా సహచరులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని ధవన్ అన్నాడు. కాగా.. ఐపీఎల్‌లో ప్రాతినిధ్యంపై ధవన్ స్పష్టత ఇవ్వలేదు. అయితే 2008 ఆరంభ సీజన్ నుంచి శిఖర్ లీగ్‌లో నిరంతరాయంగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతను పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

**'మిస్టర్' ఐసీసీ**

2010లో భారత జట్టు తరఫున తొలిసారిగా బరిలోకి దిగిన ధవన్‌కు ఆ మ్యాచ్ చేదు జ్ఞాపకంగానే నిలిచింది. ఆస్ట్రేలియాపై రెండు బంతులే ఆడి డకౌటయ్యాడు. ఇక రెండేళ్లుగా జట్టుకు దూరమై ఇప్పుడు ఆట నుంచి తప్పుకొన్నాడు. కానీ ఈ మధ్యలో 14 ఏళ్లు అతడు జట్టుకు అందించిన సేవలను తక్కువగా చూడలేం. జీరోతో సాగిన ధవన్ కెరీర్ ప్రస్థానం, ఆ తర్వాత పరిమిత ఓవర్లలో విజయవంతమైన ఓపెనర్లలో ఒకడిగా నిలబెట్టింది. రోహిత్, విరాట్‌లతో పాటు ధవన్ కొంతకాలం భారత బ్యాటింగ్‌కు వెన్నెముకలా నిలిచాడు. అయితే ఆ ఇద్దరి మేనియా ముందు గబ్బర్ ఆట పెద్దగా వెలుగులోకి రాలేదనే చెప్పొచ్చు. 2013 నుంచి 2022 వరకు వన్డేల్లో 85కు పైగా స్ట్రయిక్ రేట్‌తో దూకుడు కొనసాగించాడు. 2016, 17, 18 సంవత్సరాల్లో అయితే ఇది 100ంతో సాగింది. రోహిత్‌తో కలిసి శిఖర్ ఓపెనర్‌గా 5,148 పరుగులు అందించగా, ఇందులో 18 సెంచరీ భాగస్వామ్యాలుండడం విశేషం. సచిన్-గంగూలీ (21) తర్వాత వన్డే క్రికెట్‌లో ఇదే సెకండ్ బెస్ట్. ఇక మైదానంలో తొడ గొట్టి చేతిని పైకి లేపి ధవన్ చేసుకునే సంబరాలు ఆరోజు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచేవి. ఐసీసీ టోర్నీ (వన్డే వరల్డ్‌కప్, చాంపియన్స్ ట్రోఫీ)ల్లో ధవన్ ఆకాశమే హద్దుగా చెలరేగేవాడు. ఏకంగా 65.15 అత్యధిక సగటుతో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీలో ఈ ఢిల్లీ స్టార్ పరుగుల వరదే పారించాడు. 2013లో ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలవడంలో ధవన్‌దే కీలక పాత్ర.

రెండు వరుస సెంచరీలతో మొత్తం 363 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా నిలిచాడు. 2017 చాంపియన్స్ ట్రోఫీలోనూ ధవన్ (338)వే అత్యధిక పరుగులు. అందుకే అతడిని క్రికెట్ వర్గాల్లో మిస్టర్ ఐసీసీగా పిలుచుకుంటారు. మరోవైపు తన వందో వన్డేలో శతకం సాధించిన కొద్దిమంది (10) క్రికెటర్లలో శిఖర్ ఒకడిగా నిలిచాడు. ఇక ఆసీసతో వన్డే అరంగేట్రం విఫలమైనా అదే జట్టుతో తన టెస్టు ప్రస్థానాన్ని చిరస్మరణీయం చేసుకున్నాడు. సెహ్వాగ్ గైర్హాజరీలో ఓపెనర్‌గా ఆడిన అతను 85 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. అరంగేట్ర టెస్టు మ్యాచ్‌లో నమోదైన ఫాస్టెస్ట్ శతకంగా ఇప్పటికీ ఇదే రికార్డు కావడం విశేషం. బుల్లెట్ వేగంతో సాగిన ధవన్ కవర్ డ్రైవ్స్, రివర్స్ స్వీప్ షాట్లకు బౌలర్లు చేష్టలుడిగి పోయేవారు.

## వైద్యరంగగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు.

నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. 'నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు' అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్' ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36? డెంగీ కేసులు అధికంగా నమోదయ్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు.

మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. మీకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతోమంది కుటుంబాల్లో అంతులేని దుఃఖాన్ని మిగిలించిందని అన్నారు. ఈ మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని స్పష్టం చేశారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మరణించిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటే ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్య ఆరోగ్యశాఖపై అత్యవసర సమీక్ష నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
25 ఆగస్టు
2024




# సిఎం పై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు





భువనగిరి,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) : రైతులందరికీ ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి పై భువనగిరి పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేస్తామని ప్రకటించి మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్లో భువనగిరి పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి మీద ఒట్టు వేసి ఆ మాటను వమ్ము చేశార ని ఆరోపించారు. ప్రజలందరి మనోభావాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బతీశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జాంగిర్, తాడెం రాజశేఖర్, వెల్దుర్తి రఘునందన్, తాడూరు బిక్షపతి, నరేంద్ర చారి, బబ్లు, వీరేశ్ యాదవ్, లక్ష్మణ్, ఇస్మాయిల్,సురేష్ యాదవ్, శివ, సుభాష్, ముజీబ్, శాగంటి నరసింహ, గుర్రాల శ్రీశైలం, పెంట నితీష్, సూరజ్, అజయ్ పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం



భువనగిరి ,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) : స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యానమహోత్సవాన్ని అర్చకస్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్నితిలకించి మంత్రముగ్ధులైనారు.

బ్రహ్మాండనాయకుడు, చతుర్దశ భువనాధీశుడు అయినటువంటి స్వర్ణగిరిశ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాత:కాలం 5 గంటలకు స్వామివారికి అర్చక స్వాములు సుప్రభాతసేవ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి 33 కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. స్వామి వారికి ఉదయం 6 గంటలకు మాడవీధుల ప్రదక్షణతో అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామివారికి పలు రకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 గంటలకు శ్రావణమాస సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి పంచకలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా శనివారం సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మధ్య వేదమంత్రోచ్చారణలతో స్వర్ణ గిరీష్యునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం సహస్ర దీపాల మధ్య ఉన్న ఊయలలో స్వామి వారు ఉదయదేవేరుల సమేతంగా ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తించి సుస్వరంగా నాదస్వరాన్ని వినిపించారు. శ్రావణ మాసం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి రోజు సాయంత్రం శ్రీ పద్మావతీ అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహిస్తున్నారు.

# క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం ట్రస్మా కృషి

## ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్

## ఉత్సాహంగా ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ 2024 అవార్డుల ప్రధానోత్సవం



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: క్వాలిటీ ఎడ్యుకేషన్ ను అందించాలన్న తపనతోనే ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ అవార్డుల ప్రధానోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్ వెల్లడించారు. శనివారం హైదరాబాదులో జరిగిన ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024 అవార్డుల ప్రధానోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ బడ్జెట్ స్కూల్స్ ఆశయంగా ముందుకు సాగుతున్నాయన్నారు. దీనికోసం నిరంతరం శిక్షణ పొందుతూ ఎదుగుతున్నారని చెప్పారు. ఇప్పటికీ ప్రేరణ కార్యక్రమాలను నాలుగు దఫాలుగా ఈ ఆరు నెలల్లో నిర్వహించామని చెప్పారు. దీనివల్ల ఉపాధ్యాయులు కొత్త విషయాలను నేర్చుకుంటూ విద్యార్థులకు అందిస్తున్నారని చెప్పారు. లేటెస్ట్ గా వస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు కైవసం చేసుకోవడంతో పాటు దానిని విద్యార్థి లోకంలోకి తీసుకు వెళ్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోటీ అనివార్యమైనటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్సాహంగా... ఉల్లాసంగా బోధన సాగడానికి తాము కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని చెప్పారు.శనివారం రెండు దఫాలుగా జరిగిన పానెల్ బోర్డుల చర్చావేదికలో సాధుల మధుసూదన్ పలు విలువైన సమాచారాన్ని అందజేశారు. నావిగేటింగ్ ఎడ్యుకేషనల్ ఛాలెంజెస్ ఇన్ ద 21 సెంచరీ అనే అంశంపై స్కూల్ లీడర్స్ తో నిర్వహించిన పానల్ డిస్కషన్ ఎంతగానో ఆకట్టుకున్నది. బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రతిమా సిన్హా సమన్వయకర్తగా వ్యవహరించారు.



ట్రైం స్కూల్ ఫౌండర్ ప్రిన్సిపల్ జయ శ్రీ అయ్యర్, ఎస్. వి. కే యం. స్కూల్ జడ్చర్ల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఎబెంజర్, విజయవాడ కృష్ణవేణి గ్లోబల్ టాలెంట్ స్కూల్ డైరెక్టర్ పి చంద్రశేఖర రావు పెద్దు, క్యాండిడస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ శాలినీ సింగ్ హిమల్టన్, ఉప్పల్ మెరీడియన్ స్కూల్ ప్రిన్సిపల్ రోజా పాల్, సంస్కృతి ద స్కూల్ ఆఫ్ టుమారో హైదరాబాద్ ఫౌండర్ ప్రిన్సిపల్ తృప్తి ఓరా తదితరులు ఈ చర్చావేదికలో పాల్గొన్నారు.

ఆనందం నింపిన ఎడ్యు లీడర్స్ సమ్మిట్: గులాటీ

ఎడ్యు లీడర్స్ సమ్మిట్...

అవార్డుల కార్యక్రమం ఎడ్యుకేషన్ లీడర్స్ లో ఆనందం నింపిందని దీనివల్ల వారిలో ఎంతో ప్రతిభావంతమైన మార్పు కనిపిస్తుందని యూనివర్సల్ మెంటల్ అసోసియేషన్ ఫౌండర్ సీఈవో సందీప్ గులాటీ అన్నారు.

ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యావేత్తలు మరింత చైతన్యవంతమైన క్రియాశీల పాత్ర పోషించే అవకాశం కలుగుతుందని చెప్పారు. అనేక కార్యక్రమాలు నిర్వహించిన యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని కూడా నిర్వహించిందని చెప్పారు.వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు తమ తమ సంస్థలు చేపట్టనున్న చేపడుతున్న కార్యక్రమాలను విద్యావేత్తలకు వివరించారు. సహకరించాలని డిమానిస్ట్రేషన్ ద్వారా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, భూపాల్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్, ఐలేని రామ్ రెడ్డి, ఈదర శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలు రాష్ట్ర శాఖ నాయకులు, పలు జిల్లా శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.











# జాగృతి కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




భువనగిరి,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) : భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో 2021-2024 బ్యాచ్ డిగ్రీ పాసైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సులర్ సిహెచ్ గోపాల్ రెడ్డి, టీ కే ఆర్ కళాశాల డైరెక్టర్ జే.వరప్రసాద్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 2003- 2004 సంవత్సరం ప్రారంభించబడ్డ జాగృతి డిగ్రీ కళాశాల అంచలంచలుగా ఎదిగిన క్రమాన్ని వివరించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోనే కొత్త కొత్త కోర్సులను ప్రవేశపెట్టడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్య, వివిధ వృత్తుల వైపు వెళ్లేలా చూసామన్నారు .డిగ్రీ కళాశాలల నిర్వహణలోనే జిల్లాస్థాయిలో ప్రథమంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు.

కళాశాల కరెస్పాండెంట్ మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోనే ఇటువంటి కార్యక్రమాన్ని మొదటిసారిగా నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ సిహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా డిగ్రీ పాసైన విద్యార్థులకు ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఎటువంటి నూతన కోర్సులను ప్రతిపాదించిన మొట్టమొదటగా జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ముందుకు రావడం చాలా సంతోషం కలిగించిందన్నారు .ఆ ప్రభావం విద్యార్థుల మోహాల్లో కనిపిస్తుందన్నారు. కేటీఆర్ కళాశాల డైరెక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు మీరందరూ సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి అకాడమీ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్ అధ్యాపకులు శ్రీధర్ బాలేశ్వర్, ఎల్మారెడ్డి, బసవరాజు ,వేణు రెడ్డి ,సుధా కిషోరి, వెంకటరమణ, శ్రీనివాస్, వెంకటేష్, ఉపేందర్ రెడ్డి, సాయిరాం, మహేష్, శైలేష్ ,శ్రావణి,రాజు, సోనీ ,జ్యోతి, బాలరాజు, నవీన్ అన్వర్ పాషా, శంకర్, సవిత ,శివ ,ఇస్తారి పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి ,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) : నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ననం కృష్ణ, తంగేళ్లపల్లి రవి కుమార్, మజర్, అవైస్ చిస్తీ, లయిక్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
25 ఆగస్టు
2024




# దిల్ సుఖ్ నగర్ లోటస్ ల్యాప్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

దిల్సుక్ నగర్, రోమింగ్ న్యూస్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమిని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సభ, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్‌పర్సన్, రాష్ట్ర హరిత రాయబారి మరియు పర్యావరణ పరిరక్షణ జనరల్ అడ్వైజర్, విద్యారత్న, లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మా విద్యార్థులతో తన విలువైన ప్రసంగాన్ని పంచుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క శుభ సందర్భం, శ్రీకృష్ణుని జన్మ స్మరణ, క్యాంపస్‌లో అత్యంత ఉత్సాహంగా మరియు భక్తితో జరుపుకున్నారు. ప్రేమ, కరుణ, వివేకం వంటి విలువలను మూర్తీభవించిన ఈ పండుగ అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి దివ్య ఆనందాన్ని పొందింది. మేము విద్యతో పాటు సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెడతాము. ప్రత్యేక ముఖ్య అతిథిగా విచ్చేసిన రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్, ట్రస్మా రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు, యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు, పర్యావరణ పరిరక్షణ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ తన చైతన్య ప్రసంగంతో విద్యార్థులను ఆశీర్వదించారు.

జన్మాష్టమి చెడుపై మంచి విజయం మరియు ధర్మం (ధర్మం) పునరుద్ధరణను సూచిస్తుందన్నారు.

సెలబ్రేషన్స్‌లోని హైలెట్స్

శ్రీకృష్ణుడి జీవితం మరియు బోధనలను వివరించే అందమైన స్కిట్. మా చిన్న పిల్లలు మరియు ప్రాథమిక విద్యార్థులు చేసిన కృష్ణ నేపథ్య పాటలపై మంత్రముగ్ధులను చేసే నృత్య ప్రదర్శన. లార్డ్ కృష్ణ జీవితం మరియు బోధనలు. కృష్ణుడు-ప్రేరేపిత దు-స్తులను ప్రదర్శించే సాంప్రదాయ దుస్తుల పోటీ. శ్రీ కృష్ణ జన్మాష్టమి అనేది ప్రేమ, కరుణ మరియు జ్ఞానం యొక్క వేడుక. మా విద్యార్థులు శ్రీకృష్ణుని విలువలు మరియు బోధనలను స్వీకరించడాన్ని చూసి మేము గర్విస్తున్నామనీ వైస్ ప్రిన్సిపల్ మాధవి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.






## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే బుడ్డా రాజు శేఖర్ రెడ్డిని కలిసి ఐఎఫ్టియుజిల్లా అధ్యక్షులువై ఆశీర్వాదం కలిసివినతిపత్రం



శ్రీశైలం, ఆగస్టు 24 ( రోమింగ్ న్యూస్ ) ఆత్మకూరులో టిడిపి కార్యాలయంలో శ్రీశైలం నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం ఆయన కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .సమస్యలను వివరించడం జరిగింది. తమరికి శ్రీశైలం మండల లో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తమరికి విన్నపం ,శ్రీశైలం మండలంలో మంచినీళ్లు రహదారులు, కాలనీలోహారోడ్లు, డ్రైనేజీ లు ,
ప్రభుత్వ హాస్పిటల్ నందు మహిళా గైనకాలజీ డాక్టర్ని నియమించి పోస్టులను,భర్తి చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలి .పారిశుద్ధ్యం,వీధిలైట్లు గ్రామ పంచాయతీకి బడ్జెట్ కేటాయింపులు జరగాలి. పారిశుద్ధ కార్మికులుగా పనిచేసే కార్మికులకు జీతాలు ఇప్పించుట గురించి, స్థానికఆటోనగర్ కార్మికులకు ఆటోనగర్ స్థలాన్ని కేటాయించాలిహాొసదుపాయాలు కల్పించాలి. ఇల్లు లేని నిరుపేదలందరికీ స్థలాలు కేటాయించి ఎన్టీఆర్ గృహాలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ ఇరిగేషన్ కోటర్స్ లో నివాసం ఉంటున్న వారందరికీహాొఉచితంగా ఇవ్వాలి. ఇరిగేషన్ కోటర్సు జెన్కోలో కొన్ని క్వార్టర్స్ ఉన్నాయి. ఆ క్వార్టర్స్ ఇరిగేషన్ హ్యాండ్ ఓవర్ లోకి తీసుకొనిహాొఇల్లు లేని వారందరికీ ఇవ్వాలి. రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేని వారందరికీ ఇప్పించాలి .వికలాంగుల పింఛన్లను లేని వారందరికీమంజూరు చేయాలి.శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టుకి కేటాయించి చెంచు గిరిజన గూడాలను అభివృద్ధి చేయాలిశ్రీశైలం పరిధిలో ఉన్నమాణిక్యేశ్వర్ మాత చెంచుగూడెంలో నివాసముంటున్న వారందరికీ అటవీహాొహక్కుల చట్టం క్రింద ఇండ్ల పట్టాలు మంజూరు చేసి, వారందరికీ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి. చెంచుగూడెంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గిరిజన యువతి యువకులకు లేని వారందరికీ రేషన్ కార్డులు ఆధార్ కార్డులు లేవు వారికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి ,చెంచు గిరిజన యువతి య-ువకులకు వ్యక్తిగతంగా ఉపాధి లోన్లు కల్పించాలి. వ్యవసాయం చేసుకుంటేహాొఎరువులు పంపిణీ చేయాలి. భూమిలేని చెంచు గిరిజనులు అందరికీ భూములుహాొకేటాయించాలి. స్థలం లేని ప్రభుత్వమే ఎన్టీఆర్ గృహాలు ఉచితంగా చెంచులకు కట్టి ఇవ్వాలిహాొ కరెంటు లేని చెంచు గిరిజన గుడాలకు విద్యుత్ మీటర్లుహాొఏర్పాటు చేయాలి
దేవస్థానం పరిధిలో కార్తికే ఏజెన్సీ కింద దాదాపు 1600 మంది అనేక విభాగాల్లో పనిచేస్తున్నారు. వారందరికీ కనీసవేతన చట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచాలి .
ఆత్మకూర్ దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్లు విస్తీర్ణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి.
శ్రీశైలం, సుండిపెంట లింగాలగట్లో చిరుత పుల్లల సంచారం ఎక్కువైనది. ఈ ప్రాంతంలో ఉన్న నివాసులు అందరికీ భద్రత కల్పించాలి.
శ్రీశైలం కొత్తపేటలో వర్షాల వల్ల ఆస్తి నష్టం జరిగింది. వారందరికీ ప్రభుత్వం ఆదుకోవాలి .కొత్తపేటలో వీధిలైట్లు, రోడ్లు లేవు నిర్మాణం పునరుద్దించాలి.
మత్స్య కార్మికులకు చేపలు పట్టుకుంటే ఫారెస్ట్ వారు వారిని ఇబ్బంది పెడుతున్నారు వారికి చేపలు పట్టుకునేందుకు అనుమతి ఇప్పించాలి. పాతాళ గంగలో కొంతమంది చాపల వ్యాపారం చేస్తున్నారు.,వాటి వల్ల శ్రీశైలం కు వచ్చే భక్తులు ట్రాఫిక్ అంతరాయంతో ఇబ్బంది పడుతున్నారు. వారి వ్యాపారాలను అక్కడి నుంచి డంపింగ్ యార్డ్ స్థలంలో వారికి అక్కడ కేటాయించి మిగతా వారందరికీ ఉపాధి కల్పించాలి . ఎస్టి స్కూల్,హాొసీ స్కూలు జిఎంఆర్, పాలిటెక్నిక్ ,ఐటీడీఏ ఆఫీస్ నందు కొన్ని సంవత్సరాలుగా తాత్కాలికముగా పని చేయుచున్నారు.హాొవీరికిహాొతక్కువ వేతనాలతో పని చేయుచున్నారుహాొహాొవీరందరికీ కనీసహాొవేతన చట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచి వారందరిని ఔట్సోర్సింగ్ కింద తీసుకోవాలి .పీఎఫ్, ఈపీఎఫ్ పని భద్రత కల్పించాలి. పై పొందుపరచిన అంశాలను పెద్ద మనసుతో పరిష్క రించేల చూడాలని ద్వారాహాొనంద్యాల జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఉన్నత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి తమరిద్వారా ఆయన కోరగా సమస్యలను త్వరలో పరిష్కరిస్తారని చెప్పడం జరిగింది.

## ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి కార్మికులు ధర్నా



కేసముద్రం ఆగస్టు 23 (రోమింగ్ న్యూస్): గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలను సొంతానికి వాడుకున్న పంచాయతీ కార్యదర్శి నుండి వేతనాలు ఇప్పించాలని కోరుతూ కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం ముందు జిపి కార్మికుల ఆందోళన చేపట్టారు ప్రభుత్వం విడుదల చేసిన రెండు లక్షల పదిహేను వేల రూపాయల పెండింగ్ వేతనాలను పంచాయతీ కార్యదర్శి డ్రా చేసుకొని సొంతనికి వాడుకొని గ్రామపంచాయతీ సిబ్బందిని పది నెలలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఇంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో,డిఎల్పిఓ కార్యాలయంలోను వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు ఇప్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## కలక్టర్లు రాత్రి వేళల్లో హాస్టల్లల్లో బస చేయాలి

### ప్రభుత్వ ఆదేశాలు జారీ




జనగామ,ఆగస్టు 24: (రోమింగ్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టర్లు రాత్రి వేళల్లో ప్రభుత్వ హాస్టల్లో బస చేయాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అమలవుతున్న సౌకర్యాలను దగ్గరుండి పరిశీలించాలని, అక్కడ పిల్లలతో ఒక రాత్రి గడుపితేనే అనేక విషయాలు అవగాహనకు వస్తాయనే ఉద్దేశంతో ఈ ఆదేశాల జారీ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా శనివారం అధికారుల తో సమీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. నిజంగా అనేక అసౌకర్యాలతో బాధపడుతున్న పేద విద్యార్థుల స్థితిగతులు ఈ విధంగా కలెక్టర్ల పర్యటనలతో మెరుగుపడతాయని ఆశించవచ్చు.

## శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద

నిజామాబాద్,ఆగస్ట్ 24 : శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి 29వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 90 టిఎంసిలు ఉండగా శనివారం సాయంత్రం వరకు 1082.3 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఏఈఈ రవి తెలిపారు. ఆయకట్టు పంటల సాగుకు కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు.ప్రాజెక్టు నుండి ప్రధాన కాలువ కాకతీయకు 3000 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 50 క్యూసెక్కులు, మంచినీటి అవసరాలకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1090.60 అడుగులు 78.868 టిఎంసిలుగా ఉందని అన్నారు.

## రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన ప్రభుత్వ లక్ష్యం : శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న

భువనగిరి ,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) ః రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేసే మంచి రెవిన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమని శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు 2024 ముసాయిదాపై రైతులు, అడ్వకేట్లు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు.

చర్చా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి మంచి రెవిన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమని, మీరు అందించే సూచనలు ప్రభుత్వానికి చేరవేస్తామని అన్నారు. హక్కుల రికార్డు బిల్లు -2024 ప్రజల అభిప్రాయాలను సేకరించి, చట్ట రూపంలో అమలు చేసే ప్రక్రియ గొప్పదని అన్నారు. ఇది ప్రజల ఓటు రూపంలో జరుగుతున్న అభిప్రాయమని, ప్రజలు రెవెన్యూ వ్యవస్థపై తమ అభిప్రాయం తెలియజేస్తున్నారని అన్నారు. ధరణిపై రకరకాల సమస్యలు ఉన్నాయని, ధరణి ద్వారా రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నమైందని, దీనిని సరిచేయాలని, ఎక్కువ నష్టం కలగకుండా అందరికీ న్యాయం చేయాలనేదే ప్రభుత్వ నిర్ణయమని, ప్రజల అభిప్రాయాలను చట్ట రూపంలో మార్చాలనేది ప్రభుత్వం ఆలోచన అని, ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. స్విట్జర్లాండ్ దేశంలో ప్రజలు ఒప్పుకుంటేనే చట్టం అవుతుందని, ప్రజలు కోరుకున్న చట్టాలు వస్తేనే మంచిదని, ఇలాంటి సమావేశాల వలన పరిష్కారాలు లభిస్తే విజయవంతమైనట్లేనని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ భారతదేశంలో భూమి అంటే ఒక ఎమోషనల్ బంధమని, అలాంటి భూమి విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా, వారికి మేలు జరిగేలా కొత్త రెవిన్యూ యాక్ట్ పై మీరు అందించే సూచనలు, సలహాలను ప్రభుత్వానికి పంపిస్తామని, ఇంకా మెరుగైన పద్ధతులలో యాక్ట్ రావడం జరుగుతుందని అన్నారు.

తహసీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు అప్పీల్ వ్యవస్థ ఉండాలి. చిన్న సమస్యలకు కూడా హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం వెళ్లకుండా ఇక్కడే పరిష్కరించబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెంషాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి కొత్త చట్టంలో పొందుపరచిన అంశాలను వివరించారు.

## భువనగిరి మున్సిపల్ ని సందర్శించిన 17 దేశాల ప్రతినిధులు




భువనగిరి ,ఆగస్టు24(రోమింగ్ న్యూస్) సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అధ్యయనంకై క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం భువనగిరి మున్సిపల్ కార్యాలయాన్ని 17 దేశాలకు సంబంధించిన 33 మంది ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే వారికి పూల మొక్కలు ఇచ్చి శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వారికి భువనగిరిలో చేపడుతున్నటువంటి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆక్టివిటీస్ కి సంబంధించి వివరణ ఇచ్చారు. సదరు బృందం సభ్యులతో మున్సిపల్ రిసోర్స్ పార్క్ సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి తడి పొడి చెత్త లకు సంబంధించి తడి చెత్త తో ఎరువు తయారీ విధానం, పొడి చెత్తతో రీసైకిల్ చేయు విధానం క్షేత్రస్థాయిలో చూపించి వారికి వివరించారు. విదేశీ బృందం వారు స్పందిస్తూ వారికి చాలా సంతోషంగా ఉందని ఇట్టి విధానాలను మా దేశాలలో కూడా అమలుపరచుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి, వార్డు సభ్యుల ఈరపాక నరసింహ, కైరంకొండ వెంకటేష్, ఈ.పి.టి.ఆర్.ఐ. బృందం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
25 ఆగస్టు
2024





# ఉద్రిక్తంగా చలో ఆర్మూర్

### భారీగా తరలివచ్చిన రైతులు





నిజామాబాద్,ఆగస్ట్24 : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైతు ఐకాస ఆధ్వర్యంలో 'ఛలో ఆర్మూర్' కార్యక్రమం నిర్వహించారు. రైతు ఐకాస కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ధర్నా చేసేందుకు రైతులను అనుమతించలేదు. పరిష్మన్? లేకుండా రోడ్డుపై ధర్నా చేస్తే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రేపటి వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో పోలీసులు ఆంక్షలు విధించారు. రైతులందరూ పంక్షన్ హాల్?లో సమావేశమయ్యారు. అనంతరం పోలీసులు ధర్నా చేసేందుకు అనుమతి ఇచ్చారు.

## మహిళా కండక్టర్ నిజాయితీ

### బస్సులో మరచిపోయిన నగదు సంచీ అందచేత



సిద్దిపేట,ఆగస్ట్24 : విధి నిర్వహణలో టీజీఎస్ఆర్టీసీ బస్ కండక్టర్ దేవమ్మ నిజాయతీ చాటారు. రాజమణి అనే ప్రయాణికురాలు మరిచిపోయిన నగలు, నగదును తిరిగి చేరవేశారు. దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దుబ్బాక బస్ స్టేషన్ నుంచి కామారెడ్డికి బయలుదేరింది. ఆ బస్సులో రాజమణి అనే ప్రయాణికురాలు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.3000 నగదు కలిగిన సంచితో కామారెడ్డి జిల్లా యాడారం గ్రామానికి వెళ్తేందుకు బస్సు ఎక్కారు. గ్రామానికి రాగానే ఆమె బస్సు దిగి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నగలు, నగదు సంచిని మరిచిపోయింది. బస్సులో సంచి కనబడటంతో బీబీపేట స్టేజి వద్ద ఆ సంచిని గమనించిన కండక్టర్ దేవమ్మ.. దాన్ని తెరిచి చూశారు. అందులో బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తించారు. కండక్టర్ దేవమ్మ నగలు, నగదు ఉన్న సంచిని దుబ్బాక డిపో మేనేజర్ సుఖేందర్‌కు అప్పగించారు. ప్రయాణికురాలి వివరాలను వాకాబు చేసి నగలు, నగదు ఉన్న సంచిని బాధితురాలు రాజమణికి ఆర్టీసీ అధికారులు అందజేశారు. సుమారు రెండున్నర లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను, నగదును అందజేసినందుకు దేవమ్మ , డ్రైవర్లను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## రాత్రికిరాత్రే ధనవంతుడి కావాలన్న కోరిక

### అప్పులు చేసి మార్కెట్లో నష్టపోయిన యువకుడు

### సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య

మంచిర్యాల,ఆగస్ట్ 24 : జీవితంలో ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆశించి మోసపోయాడో యువకుడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఓ యువకుడి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో చూడాలనుకున్న అతని ఆశలు అడియాశలయ్యాయి. చివరికి.. కన్నవారికి, భార్యాబిడ్డకు దూరమై పుట్టెడు శోకాన్ని మిగిల్చాడు. ఆత్మహత్యకు పాల్పడే ముందు అతను తీసుకున్న సెల్ఫీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో తప్పటడుగులు వేసే ఎంతో మందికి ఈ వీడియో ఓ గుణపాఠం. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుణక్క నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్ (29)కి భార్య, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. తన కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలని కలలుగన్నాడు. అందులో భాగంగా.. మూడేళ్ల నుంచి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో బాగానే లాభాలు ఆర్జించాడు. స్టాక్ మార్కెట్‌లో పట్టు సాధించానని ఫీలయ్యాడు. తండ్రి వద్ద రూ.2లక్షలు, స్నేహితుడి సోదరుడి వద్ద రూ.2లక్షలు.. ఇలా తెలిసిన వారి వద్ద రూ.లక్షల్లో అప్పులు చేశాడు. ఇవి కాక.. రుణయాప్‌ల ద్వారా మరికొంత లోన్ తీసుకుని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాడు. ఆ డబ్బంతా పోయింది. అప్పుల వాళ్ల తాకిడి, లోన్ యాప్ నిర్వాహకుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. పరువుగా బతికే కుటుంబం.. అప్పులోళ్లు ఇంటికొచ్చి అడిగితే ఏమైనా ఉందా?. తల్లిదండ్రులకు, భార్య బిడ్డకు ముఖం చూపించగలనా? ఇలా తనలో తానే ఎంతో మథనపడ్డాడు. నీపై కేసు వేస్తా, ఇంటి కొచ్చి గొడవచేస్తాం అని లోన్‌యాప్ నిర్వాహకులు మెడపై కత్తిపెట్టినంత పనిచేశారు. దీంతో పరువుపోతుందని భయపడిన శ్రీకాంత్ ఆత్మహత్యే శరణ్యమని భావించాడు. ఆర్థికంగా ఎదగాలని ఆశపడిన తాను జీవితంలో ఓడిపోయానని, కుటుంబ పరువు తీయడం ఇష్టంలేక చనిపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో తాను స్టాక్ మార్కెట్‌లో ఎలా నష్టపోయింది, ఎవవెవరి దగ్గర ఎంత డబ్బులు తీసుకున్నది వీడియోలో వివరించాడు. మీ అప్పు తీర్చే దారిలేక చనిపోతున్నా.. నన్ను క్షమించండి. మా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టొద్దంటూ వేడుకున్న తీరు.. వీడియో చూసిన వారిని కంటతడి పెట్టించింది. శ్రీకాంత్ భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

ఖమ్మం,ఆగస్ట్ 24 : విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సూచించారు. బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారం ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు. ఐటీసీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఐటీసీ ఉన్నతాధికారి చెంగల్ రావు, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి చర్లపల్లి స్టేషన్

### పూర్తి కావచ్చిన ఆధునీకరణ పనులు

### కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్ 24 : చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకు 27శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయం కల్పించేందుకు పెద్ద ఎత్తున ట్యాంకులను సైతం సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్త ఎ÷-లాట్ ఫామ్స్, లిఫ్టులు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్?లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరో వైపు రైళ్లలో జనరల్ బోగీలను సైతం పెంచనున్నట్లు తెలిపారు. దశల వారీగా జనరల్ బోగీలు పెంచి.. ప్రయాణిలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



### త్వరితగతిన సిద్ధం చేయండి

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 24 : వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి తగు మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్‌స్టలెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్‌స్టలెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

### పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం

### ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటి సిఎం భట్టి

న్యూఢిల్లీ,ఆగస్ట్ 24 : హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నరి÷-మాణాలు చేస్తారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల గల్లంతు

ఒంగోలు,ఆగస్ట్ 24 : ఏపీలోని ప్రకాశం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. దర్శి మండలం కొత్తపల్లిలో నివాసముంటున్న ముగ్గురు విద్యార్థులు శనివారం సాగర్ ప్రధాన కాలువలో ఈతకు దిగి గల్లంతయ్యారు. స్థానికులకు సమాచారం అందడంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపులో ఒకరి మృతదేహం లభ్యం కాగా మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున రోదించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఉద్యోగుల సామాజిక భద్రతకు నిర్ణయం

### యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని ఆమోదించిన కేబినేట్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 24 : కేంద్ర కేబినెట్ మూడు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బయో ఈ-3 విధానంతోపాటు విజ్ఞాన్ ధార పథకం, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కేంద్రం యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. సుమారు 23 లక్షల మంది ఉద్యోగులు లబ్ది పొందుతారన్నారు. దీని కోసం రూ.10,579 కోట్ల వ్యయం అవుతుందన్నారు. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని చెప్పారు. బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రమంత్రి మండలి సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి మూడు పథకాలకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి వీటిని విజ్ఞాన ధార పథకంలో విలీనం చేసింది. ఈ పథకం కోసం 2021-22 నుంచి 2025-26 వరకు 15వ ÷నాన్స్ కమిషన్ కాలానికి రూ.10,579 కోట్లను కేటాయించారు. ఈ పథకంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో మానవ సామర్థ్యం పెంపు, పరిశోధనలు, అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అభివృద్ధి, విస్తరణపై ప్రత్యేక దృష్టి కేంద్రకరించనున్నారు. అలాగే కేంద్రమంత్రి మండలి కొత్త పెన్షన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకంలో 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్దిపొందనున్నారు.

## ఉద్దేశపూర్వకంగానే తనపై కేసులు

### అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టలేదు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్ 24 : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెడుతోందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తనను, అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత కక్షపూరితంగా వ్యవహరించినా తాను మాత్రం చట్ట ప్రకారమే నడుచుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..' అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణానికి చట్ట ప్రకారం అన్నీ అనుమతులు తెచ్చుకున్నా. ఆగస్టు 22, ఇరిగేషన్ ఇంజినీర్ మా విశ్వవిద్యాలయాన్ని పరిశీలించారు. మరుసటి రోజు గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు నాదం చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. పోలీసులు మమ్మల్ని కనీస సమాచారం అడగకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు గత 25ఏళ్లల్లో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టలేదు. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి పరిశీలించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో లేవంటూ ఎన్‌వోసీ ఇచ్చారు. 2018లో అప్పటి మేడ్చల్ కలెక్టర్ జిల్లాస్థాయి కమిటీ వేసి పరిశీలించిన తర్వాతే ఎన్‌వోసీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్‌పోర్ట్ అథారిటీలు అన్నీ ఎన్‌వోసీలు ఇచ్చాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 ఆగస్టు 2024






# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

**త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు**

**ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం**



హైదరాబాద్,ఆగస్ట్ 24 : ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు.
ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు.
అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచె÷-లలెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్సురెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ. ఉద్యోగులు బాధ్యత పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

# కోర్టులో కంటతడి పెట్టుకున్న హత్యాచార నిందితుడు

**తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగం**

కోల్‌కతా,ఆగస్ట్ 24 : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగానికి గురయ్యాడు. కేసులో నిందితుడు, అనుమానితులపై పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కోల్‌కతో కోర్టులో సంజయ్‌రాయ్‌ని సీబీఐ హాజరుపరిచినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పాలీగ్రాఫ్ టెస్ట్‌కు ఎందుకు సమ్మతి తెలుపుతున్నావని రాయ్‌ని కోర్టు ప్రశ్నించినప్పుడు అతను కంటతడి పెట్టాడు. తాను అమాయకుడినని బలంగా నమ్ముతున్నందునే లై-డిటెక్టర్ టెస్ట్‌కు అంగీకరించానని చెప్పాడు. నేను ఎలాంటి నేరం చేయలేదు. నన్ను ఇరికించారు. పాలిగ్రాఫ్ టెస్ట్‌లో ఆ విషయం బయటపడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశాడు. అనంతరం రాయ్‌కి పాలీగ్రాఫ్ టెస్ట్ చేసేందుకు కోర్టు అనుమతిస్తూ, 14 రోజుల జ్యుడిషిల్ కస్టడీకి ఆదేశించింది. సంజయ్ రాయ్‌తో పాటు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్, మరో ఐదుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలు

**మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ కేసు**

కోల్‌కతా,ఆగస్ట్ 24 : ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు భారీగా జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ శనివారం కేసు నమోదు చేసింది. ప్రొ. ఘోష్‌పై కేసు నమోదు చేయాలని కోల్‌కతా హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసు నమోదు చేసింది. ప్రొ. సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాటిపై సీబీఐ విచారణ జరపనుంది. దాంతో సిట్ అధికారులు శనివారం ఉదయం కోల్‌కతాలో నిజాం ప్యాలెస్‌లోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి.. ప్రొ. ఘోష్‌కు సంబంధించిన అన్ని పత్రాలు అందజేసినట్లు సీబీఐ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అలాగే ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని అలీపూర్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు అందజేసినట్లు సీబీఐ వివరించింది. ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్ హయాంలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీలో భారీగా ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ కేసును సిట్ నుంచి సీబీఐకి బదిలీ చేయాలని ఇటీవల కోల్‌కతా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తునకు సంబంధించిన పత్రాలను సీబీఐకి సిట్ అధికారులు అందజేశారు. సందీప్ ఘోష్ ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ ఆ కాలేజీ మాజీ డిప్యూటీ సుపరింటెండెంట్ ఆక్తర్ అలీ కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈడీతో విచారణ జరపాలని ఆయన తన పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ కేసు విచారణ జరిపి మూడు వారాల్లో నివేదిక సమర్పించాలని సీబీఐకు కోల్‌కతా హైకోర్టు స్పష్టం చేసింది. రోవైపు ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శనివారం ప్రొ. సందీప్ ఘోష్‌తోపాటు మరో ఆరుగురుకి సీబీఐ పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఆగస్ట్ 9వ తేదీన ఈ కాలేజీలో 32 ఏళ్ల ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.

# దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

**36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత**

**ప్రత్యేక ఆపరేసన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్**

**హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్ 24 : దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం.హైదరాబాద్ నగరంలో ట్రేడింగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చా÷-టర్డ÷డ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడింగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅ-ఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

# ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు

**వాటిని కూడా కూల్చేస్తేనే ప్రజలు హర్షిస్తారు: కెఎ పాల్**

హైదరాబాద్,ఆగస్ట్24 : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేత, ప్రభుత్త ఆస్తుల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది. అక్రమ కట్టడాలు, కబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ చేసి రంగంలోకి దిగుతోంది. దీంతో భూకబ్జాదారులు హైడ్రా పేరు చెబితేనే వణిపోతున్నారు. ఈ క్రమంలో హైడ్రా పని తీరుపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ స్పందించారు. ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు జరిపి నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూడా కూల్చేయాలని పాల్ అన్నారు. మంచినీటి సరస్సులు, చెరువులను రక్షించేందుకు హైడ్రా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కూల్చివేతలను స్వాగతిస్తూనే...పారదర్శకంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చిన తరహాలోనే.. ఎంతటి వారినైనా వదలకుండా అక్రమ కట్టడాలను నేలమట్టం చేయాలన్నారు. తన, మన బేధం లేకుండా చెరువులను రక్షించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రులు కూడా ఎన్ కన్వెన్షన్ తరహాలోనే చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని.. వారివి కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రభుత్వానికి నెల రోజులు టైం ఇస్తున్నామని కూల్చివేతలు జరపకపోతే తానే స్వయంగా హైకోర్టును ఆశ్రయించి కూల్చివేతలు జరిగేలా చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు.

# మెట్రో పెయిడ్ పార్కింగ్‌పై వెనకడుగు

**మహాధర్నా పిలుపుతో దిగివచ్చిన యాజమాన్యం**

హైదరాబాద్,ఆగస్ట్ 24 : మెట్రో స్టేషన్ల దగ్గర పెయిడ్ పార్కింగ్ అమలుపై ఇటీవలే మెట్రో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమల్లో ఉన్న ఫ్రీ పార్కింగ్ ను ఎత్తేసి సెప్టెంబర్ 1నుండి పెయిడ్ పార్కింగ్ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. మెట్రో అధికారుల నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది. మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. పెయిడ్ పార్కింగ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 25న మహాధర్నాకు పిలుపునిచ్చారు మెట్రో ప్రయాణికులు. ఈ క్రమంలో పెయిడ్ పార్కింగ్ నిర్ణయంపై మెట్రో అధికారులు వెనక్కి తగ్గారు.ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ అమలును వాయిదా వేస్తున్నట్లు, తదుపరి నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని ఎల్ అండ్ టీ మెట్రో ప్రకటించింది.

# వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ

**20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత**

హైదరాబాద్,ఆగస్ట్2 4 : ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మ-రోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతులవైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్?తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

**ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి**

రాయ్‌పుర్,ఆగస్టు 24 : మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# అవాస్తవాలు, అబద్ధాలు ..జగన్‌కు అలవాటే

**వివేకానందని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలి**

**సెజ్ మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం అందించాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

అనకాపల్లి,ఆగస్ట్ 24 : అవాస్తవాలు, అబద్ధాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. శనివారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20,000, పాక్షికంగా గాయపడిన వారికి 10000 ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు పరిహారం గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతులకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. ఎసెన్షియ ప్రమాద ఘటన లో మృతి చెందిన 17 మంది మృతులకు, 36 మందికి క్షతగాత్రులకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు పంపడం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ తెలిసీతెలియకుండా శవాలు మీద పేలాలు ఏరుకున్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. ఎల్జి పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబిల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏమీ ఏర్పాటు చేయలేదన్నారు. రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవు తుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రస్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ఫార్మాసిటీ మరో ప్రమాదంలో ఒకరు మృతి

పరవాడ,ఆగస్ట్ 24 : అనకాపల్లి జిల్లా పరిధిలోని ఫార్మా పరిశ్రమల్లో వరస ప్రమాదాలతో జనం ఉలిక్కిపడుతున్నారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా పరిశ్రమలో ప్రమాద ఘటన మరవకముందే పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ యూనిట్-3లో గురువారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో విధుల్లో ఉన్న విజయనగరం జిల్లా వంగర మండలం కోనంగిపాడుకు చెందిన కెమిస్ట్ కొవ్వాడ సూర్యనారాయణ(36), ఝార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు ఓయబోం కొర్వ(24), రొయా అంగిరియా(22), లాల్‌సింగ్ పూర్తి(24)కి తీవ్ర గాయాలయ్యాయి. ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోయా అంగీరియా(22) శనివారం సాయంత్రం మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి చికిత్స అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు.

# పాకిస్థాన్ ఓవర్ కాన్ఫిడెన్స్‌పై కొట్టిన దెబ్బ బంగ్లా బ్యాటర్లు



రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు పాకిస్థాన్‌కు వెళ్లిన బంగ్లాదేశ్ జట్టు.. అసాధారణ ఆటతో పాక్ జట్టుకు గట్టి కౌంటర్ ఇస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్ ఓవర్ కాన్ఫిడెన్స్‌పై బంగ్లా బ్యాటర్లు కొట్టిన దెబ్బ సూపర్ అనే చెప్పాలి. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా.. రావాల్పిండి వేదికగా తొలి టెస్ట్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. ఆరంభంలో 16 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయినా.. తర్వాత కోలుకొని భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షఫీఖ్, కెప్టెన్ షాన్ మసూద్, మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ దారుణంగా విఫలం అయ్యారు. ఆ తర్వాత సౌద్ షకీల్‌తో కలిసి యువ ఓపెనర్ సైమ్ అయ్యూబ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత అయ్యూబ్ అవుట్ అయ్యాడు. ఇక ఇక్కడి నుంచి సౌద్ షకీల్-మొహమ్మద్ రిజ్వాన్ జోడి బంగ్లాదేశ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇద్దరు సెంచరీలతో చెలరేగారు. సౌద్ షకీల్ 141 పరుగులు చేసి అవుట్ అయినా.. రిజ్వాన్ మాత్రం డబుల్ సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. మొత్తం 113 ఓవర్ల తర్వాత 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసిన తర్వాత.. ఆ స్కోర్ బంగ్లాదేశ్‌ను రెండు సార్లు ఆలౌట్ చేయడానికి సరిపోతుందని.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పాకిస్థాన్ కెప్టెన్ షాన్ మసూద్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశారు. పాపం. రిజ్వాన్ 171 పరుగులు చేసి డబుల్ సెంచరీకి మరో 29 పరుగుల దూరంలోనే ఉన్నాడు. అయినా.. కూడా పాక్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తమకు 448 పరుగులు సరిపోతాయనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కనీసం 500 స్కోర్ కూడా లేకుండా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన పాకిస్థాన్‌కు షాకిస్తూ.. బంగ్లాదేశ్ జట్టు.. 448 పరుగుల స్కోర్‌ను దాటేస్తూ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. బంగ్లా సీనియర్ బ్యాటర్ ముస్తఫికుర్ రహిమ్ 148 పరుగులతో బ్యాటింగ్ చేస్తూ.. పాక్ పొగరు అణుస్తున్నాడు. అతని పాటు మెహదీ హసన్ మిరాజ్ 42 రన్స్‌తో ఆడుతున్నాడు. అలాగే ఓపెనర్ ఇస్లామ్ 93 పరుగులతో రాణించాడు. మొమినుల్ 50. లిట్టన్ దాస్ 56 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఇలా బంగ్లా బ్యాటర్లు రాణించడంతో.. ఆట నాలుగో రోజు 6 వికెట్ల నష్టానికి బంగ్లాదేశ్ 460కి పైగా పరుగులు చేసి భారీ స్కోర్ దిశగా వెళ్తుంది. 448 పరుగులు చేయకుండా బంగ్లాదేశ్‌ను రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలుద్దాం అనుకున్న పాకిస్థాన్‌కు ఇది చెప్పుపెట్టు లాంటి మ్యాచ్ అనొచ్చు.

## సౌతాఫ్రికాను చిత్తు చేసిన వెస్టిండీస్



దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన తొలి టీ20లో సౌతాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విండీస్ ఛేదించింది. లక్ష్య చేధనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్(40), షాయ్ హోప్(51) పరుగులతో అద్భుత ఆరంభాన్ని అందిచారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్.. 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్ట్‌మన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రోటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(76) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఆఖరిలో ప్యాట్రిక్ కుర్గర్(44) పర్వాలేదన్పించాడు. విండీస్ బౌలర్లలో ఫోర్డే 3 వికెట్లు పడగొట్టగా.. జోషఫ్ రెండు, అకిల్ హొసేన్ తలా వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆగస్టు 25న ట్రినిడాడ్ వేదికగానే జరగనుంది.

# వేలంలో రూ.40 లక్షలు పలికిన విరాట్ కోహ్లీ జెర్సీ..



క్రికెట్ ఫర్ చారిటీ ' వేలాన్ని తాజాగా భారత క్రికెటర్ కేఎల్ రాహుల్, అతని భార్య అతియా శెట్టి నిర్వహించారు. వేలం ఉద్దేశం నిరుపేద పిల్లలకు విద్యను అందించడానికి కృషి చేస్తున్న ఓ సంస్థకు సహాయం చేయడమే. ఈ వేలంలో టీమిండియా తరఫునుండి చాలామంది క్రికెటర్లు వారి వ్యక్తిగత వస్తువులను వేలానికి అందించారు. ఇందులో విరాట్ కోహ్లీ ధరించిన జెర్సీ, ఆయన బ్యాటింగ్ సమయంలో వాడిన బ్యాటింగ్ గ్లోవ్స్ ఇంకా, రోహిత్ శర్మ బ్యాట్, మహేందర్ సింగ్ బ్యాట్, రాహుల్ ద్రావిడ్ బ్యాట్ ఇలా అనేక వస్తువులకు వేలంపాట నిర్వహించారు. ఇక ఈ వేలంలో ఏ వస్తువు ఎందుకు అమ్ముడుపోయిందో ఓసారి చూస్తే.. ఈ వేలంలో అత్యధికంగా ధరించిన జెర్సీ ఏకంగా 40 లక్షల రూపాయలకు అమ్ముడు-పోయింది. ఆ తర్వాత కోహ్లీ బ్యాటింగ్ సమయంలో వినియోగించిన గ్లోవ్స్ 28 లక్షలు పలికాయి. ఇక ఆ తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్ ను క్రికెట్ ఫర్ చారిటీ వేలంలో 24 లక్షల రూపాయలు పలికింది. మహేంద్ర సింగ్ ధోని బ్యాట్ కు 13 లక్షల రూపాయలు, టీమిండియా మాజీ ఆటగాడు %డ% కోచ్ రాహుల్ ద్రావిడ్ బ్యాట్ కు 11 లక్షల రూపాయలు, అలాగే కేఎల్ రాహుల్ ధరించిన జెర్సీ కి 11 లక్షల రూపాయలు వచ్చాయి. కేఎల్ రాహుల్ అతడి భార్య అతియా శెట్టి మొదలుపెట్టిన ఈ ప్రచారంలో టీమిండియా ఆటగాళ్లు రిషబ్ పంత్, సంజు శాంసన్, జస్ప్రిత్ బూమ్రాలు కూడా భాగస్వాములు అయ్యారు. వీరితోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు నికోలస్ పురన్, జోష్ బట్లర్, క్వింటన్ డికాక్ లాంటి ఆటగాళ్ల సహకారం కూడా ఈ ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఇకపోతే., ఈ చారిటీ వేళల్లో మొత్తంగా రూ. 1.93 కోట్ల రూపాయల మొత్తం నిధులు సమకూరినట్లు సమాచారం. ఈ విషయాన్ని తాజాగా ఇంస్టాగ్రామ్ లో తన కథనాన్ని పోస్ట్ చేశాడు కేఎల్ రాహుల్. తాము నిర్వహించిన వేలం విజయవంతం అయిందని ఈ డబ్బు మొత్తం నిరుపేద పిల్లలు చదువు కోసం వినియోగిస్తానని ఆయన చెప్పుకొచ్చాడు. ఇంతటి మంచి పని చేసిన కేఎల్ రాహుల్ దంపతులకు సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# టీ20లో అత్యధిక సిక్సర్లు బాదిన పూరణ్

టీ20లో అత్యధిక సిక్సర్లు బాదిన మూడో ఆటగాడిగా వెస్టిండీస్ ప్లేయర్ నికోలస్ పూరన్ నిలిచాడు. శుక్రవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అతను ప్రత్యర్థి జట్టుపై తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో నికోలస్ పూరన్ 26 బంతుల్లో 65 పరుగులతో దూకుడు ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో రెండు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలో.. అత్యధిక సిక్సర్లు బాదిన వారిలో సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్‌లను వెనక్కి నెట్టి పూరన్ మూడో స్థానానికి ఎగబాకాడు. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు.. నికోలస్ పూరన్ టీ20 ఇంటర్నేషనల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లలో ఏడో స్థానంలో ఉన్నాడు. అయితే ఈ ఇన్నింగ్స్ తర్వాత.. గ్లెన్ మాక్స్‌వెల్, సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్ వంటి బ్యాట్స్‌మెన్‌లను దాటి వచ్చాడు. కాగా.. మార్టిన్ గప్టిల్ (173), రోహిత్ శర్మ (205) సిక్సర్లతో నికోలస్ పూరన్ కంటే ముందున్నారు. కాగా.. పురాన్ దూకుడు ఇన్నింగ్స్?తో దక్షిణాఫ్రికాను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో.. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వెస్టిండీస్ 1-0 ఆధిక్యాన్ని సాధించింది.

అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు బాదిన వారిలో..


రోహిత్ శర్మ -159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు
మార్టిన్ గప్టిల్ -122 మ్యాచ్‌ల్లో 173 సిక్సర్లు
నికోలస్ పూరన్ -96 మ్యాచ్‌ల్లో 139 సిక్సర్లు
జోస్ బట్లర్ - 124 మ్యాచ్‌ల్లో 137 సిక్సర్లు
సూర్యకుమార్ యాదవ్ - 71 మ్యాచ్‌ల్లో 136 సిక్సర్లు.

# రోహిత్ కోసం రూ.50 కోట్లైన ఇవ్వడానికి రెడీగా ఉన్న ఫ్రాంచైజీలు..?




టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కోసం ఢిల్లీ, లక్నో ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయని సమాచారం. ఒకవేళ రోహిత్ ముంబైని వదిలేసి వేలంలోకి వస్తే.. రూ.50 కోట్లైన సరే దక్కించుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ఆ రెండు ఫ్రాంచైజీలు రూ. 50 కోట్ల మనీ పర్స్ ని సేవ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు ఫ్రాంఛైజీలకు ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ ట్రోఫీ దక్కలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా హిట్ మ్యాన్ ను తీసుకోవాలని అనుకున్నట్లు టాక్.ఇకపోతే భారత క్రికెట్ చరిత్రలో విజయవంతమైన కెప్టెన్ల జాబితాలో రోహిత్ శర్మ ఒకడు. అంతర్జాతీయ క్రికెట్ తో పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్ లోనూ అద్భుత ప్రదర్శన వల్ల.. ఆయన కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ అద్భుత ప్రదర్శన చేసి 5 టైటిల్స్ ను కైవసం చేసుకుంది. ఇదిలావుండగా, గత సీజన్‌లో అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించారు. ఒకవేళ ముంబై ఇప్పుడు రోహిత్ ను విడుదల చేస్తే.. మెగా వేలంలో కోట్లకు అమ్ముడుపోవచ్చు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరుగుతోంది. రోహిత్‌కి ముంబై టీంతో చాలా పాత అనుబంధం ఉంది. డెక్కన్ ఛార్జెస్ తరఫున ఆడుతూ.. ఐపీఎల్ కెరీర్ ప్రారంభించాడు. కానీ, అతను మొదటి మూడు సీజన్ల తర్వాత ముంబై ఇండియన్స్ లో చేరాడు. అతి తక్కువ సమయంలో అతను జట్టుకు కెప్టెన్ అయ్యాడు. 2014లో రోహిత్ రెమ్యూనరేషన్ రూ.12.50 కోట్లు. అది 2018లో రూ.15 కోట్లకు పెరిగింది. దీని తరువాత, రోహిత్ 2022 నుండి 16 కోట్ల రూపాయలు పొందడం ప్రారంభించాడు. రోహిత్ ఇప్పుడు వేలానికి వస్తే మరింత సంపాదించవచ్చు.

..



## చూపు తిప్పనివ్వని 'రంగబలి' హీరోయిన్

మోడలింగ్ చేస్తూ 2019 లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో నాల్గవ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ యుక్తి తరేజా. మోడల్ గా చాలా కాలంగా పలు కమర్షియల్స్ లో నటిస్తూ ఉన్న ఈ అమ్మడికి తెలుగు లో నాగ శౌర్య హీరోగా నటించిన రంగబలి సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో యుక్తి తరేజా కి పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఆమె సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ మళ్లీ ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది.
హర్యానా సమీపంలోని కైతల్ ప్రాంతంలో 2000 సంవత్సరంలో పర్వీన్ తరేజా, రీటా తరేజాలకు జన్మించిన యుక్తి తరేజా మోడల్ గా దక్కించుకున్న గుర్తింపు కారణంగా ఇమ్రాన్ హాష్మి చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బం లో కనిపించింది. ఆ పాటలో స్క్రీన్ స్పేస్ తక్కువ ఉండటం వల్ల ఈమె కెరీర్ కి ఆ పాట కూడా పెద్దగా హెల్ప్ అయ్యింది లేదు. అయితే ఆ పాట వల్ల పలు ఆఫర్లు ఈ అమ్మడికి వచ్చాయి. మోడల్ గా మరింగా బిజీ అయ్యిందని ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. తాజాగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోను షేర్ చేసింది. వైట్ టాప్ తో బ్లూ డెనిమ్ జీన్స్ షార్ట్ తో కన్నుల విందు చేసే విధంగా యుక్తి తరేజా కవ్విస్తూ ఉంది. ఈ స్థాయి అందం కు టాలీవుడ్ లో తగిన గుర్తింపు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు మాత్రం చూపు తిప్పుకోనివ్వని ఈ అమ్మడి అందంకు ఇప్పుడు కాకున్నా ముందు ముందు అయినా తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను వ్యక్తం చేస్తూ ఫోటోలను లైక్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తున్నారు.



## అనసూయ గ్లామర్ మాయ.. ఇలా ఎప్పుడైనా చూశారా..

టాలీవుడ్ బుల్లితెరపై తన ప్రత్యేకమైన శైలి, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అనసూయ భరద్వాజ్, యాంకరింగ్ తో పాటు తన నటనతో కూడా మంచి గుర్తింపు పొందింది. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ, 'జబర్దస్త్' కామెడీ షోలో యాంకర్‌గా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించింది. యాంకరింగ్ నుంచి వెండితెరపైకి అడుగుపెట్టగా ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. 'క్షణం' సినిమాలో ఆమె పోషించిన పాత్ర విమర్శకుల ప్రశంసలు పొందింది. ఆ తర్వాత 'రంగస్థలం' సినిమాలో రంగమ్మత్త పాత్రలో నటించి, తన సత్తా ఏంటో నిరూపించింది. రంగమ్మత్తగా అనసూయ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాత్ర ఆమెకు ఒక యూ టర్న్ లాంటిది.
తర్వాత ఆమె 'పుష్ప' సినిమాలో కీలక పాత్రలో నటించి, మరోసారి ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంది. ప్రస్తుతం 'పుష్ప 2'లో కూడా ఆమె పాత్ర కొనసాగుతోంది. తెలుగు సినిమాలతో పాటు ఇతర ఇండస్ట్రీ సినిమాల్లో కూడా అనసూయకు మంచి ఆఫర్లు వస్తున్నాయి. అనసూయ తన సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారనే విషయం తెలిసిందే. తన ఫ్యామిలీ, పర్సనల్ లైఫ్‌కి సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకోవడంలో ఎప్పుడూ ముందుంటారు. ఈ మధ్యకాలంలో అనసూయ తన గ్లామర్ ఫోటోలతో కూడా సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారుతోంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని గ్లామర్ ఫోటోలను పోస్ట్ చేసి అభిమానులకు సర్ప్రైజ్ ఇచ్చింది. లాంగ్ ఫ్రాక్ లో స్టైలిష్ గా కనిపిస్తున్న ఆమె, నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ఈ ఫోటోలలో ఆమె అందం, గ్రేస్ ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. అనసూయ కెరీర్‌లో నటిగా ఇంకా ముందుకు వెళ్లాలని చూస్తున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం 'పుష్ప 2'తో పాటు కొన్ని ఇతర ప్రాజెక్టుల్లో కూడా నటిస్తోంది. అలాగే వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తోంది. రాబోయే సినిమాలలో అనసూయ నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించబోతున్నట్లు ఆమె సెలెక్ట్ చేసుకుంటున్న పాత్రలను చూస్తేనే అర్థమవుతుంది.

## ఆగ్రా సన్నివేశాలు వైరల్

సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986